# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి ...

బుధవారం 12 మార్చి 2025 , పేజీలు 05

# అదిలాబాద్ - మంచిర్యాల



# సూర్య

www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్


## కంటిఅద్దాలు అవసరమైన విద్యార్థులకు పంపిణీకి చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులలో కంటి అద్దాలు అవసరమైన వారికి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్నగర్లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 20 మంది విద్యార్థులకు జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా.హరీష్ రాజ్,వైద్య అధికారులతో కలిసి కంటి అద్దాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 568 పాఠశాలలు ఉండగా ఇందులో 164 రెసిడెన్షియల్ పాఠశాలలలో 8 ఆర్.బి.ఎస్.కె. బృందాల ద్వారా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి 1 వేయి 274 మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. వీరందరికీ కంటి వైద్య నిపుణులు డా. యశ్వంత్ రావు, డా. చంద్రబాస్, డా. శిల్ప శ్రీ, అప్తాల్మిక్ అధికారులు శంకర్, భాస్కరెడ్డిల ద్వారా ఫిబ్రవరి నెలలో ప్రభుత్వాసుపత్రిలో తిరిగి పరీక్షలు నిర్వహించి అద్దాల కోసం వివరాలు పంపించడం జరిగిందని తెలిపారు.కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని బృందాల ద్వారా గుర్తించి కంటి వైద్య నిపుణుల ద్వారా పరీక్షలు చేసి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, కంటి అద్దాలను తప్పనిసరిగా వినియోగించాలని తెలిపారు.కంటి సమస్యలు రాకుండా ప్రతి ఒక్కరూ ఆహార అలవాట్లు మార్చుకోవాలని,

మిగితా..2లో

## రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**

వేసవిలో రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం కడెం మండలం కొత్తమద్దిపడగ గ్రామ శివారు పంట పొలాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పంటలకు



సంబంధించి వివరాలను రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగు చేసిన పంటలకు కడెం ప్రాజెక్టు సదర్మాట్ కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు అవసరమైన మేరకు నీటిని అందిస్తామని తెలిపారు. సాగునీటి విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదన్నారు. ప్రతి పంట పొలానికి ఏప్రిల్ చివరినాటికీ సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, నీటిపారుదల శాఖ ఈఈ విట్టల్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**

**ఆసిఫాబాదు ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ



మందిరంలో మంగళవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా ,సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, స్వశక్తితో ఎదిగి ఆర్థిక స్వాలంబన సాధించాలని అన్నారు. ఏ పనిలో విజయం సాధించాలన్నా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో అవసరమవుతుందన్నారు. ఏ పనిచేయాలన్నా శ్రద్ధతో చేయాలని, అనుకున్న లక్ష్యాన్ని చేరేలా పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ఆడ, మగ తేడా లేకుండా పిల్లలందరిని సమానంగా చూడాలని అన్నారు. బాల్య వివాహాలను జరుకుండా చూడాలన్నారు. ఈ విషయంలో మహిళలు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సావిత్రిబాయి పులే వంటి మహానీయలను ఆదర్శంగా తీసుకొని మహిళలు స్వశక్తితో ఎదగాలని సూచించారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిష్కారంపై పంచాయతీ, మున్సిపల్ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఈ నెల 31వ తేదీలోపు పూర్తి ఫీజు చెల్లిస్తేనే 25 శాతం రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 46వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే





అధికారులకు దరఖాస్తుల పరిష్కారం పై అవగాహన, శిక్షణలు అందించడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎల్ ఆర్ ఎస్ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, లోకల్ టీవీ ఛానల్ లలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో టాం టాం నిర్వహించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారం పై రోజువారి రిపోర్టులను అందజేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన జరిగి, ప్రజలకు లబ్ధి చేకూరేలా చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, రాజేష్ కుమార్, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య**

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కొమురం భీం జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం తిర్యాని మండలంలోని మండల పరిషత్ రాంబాయి గూడ,కన్నెపల్లి పాఠశాలలతో పాటు మాణిక్యపూర్ కేజీబీవీ విద్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాసస సామర్థ్యాలను పరీక్షించి ఉపాధ్యాయులకు డిఈఓ పలు సూచనలు చేశారు.విద్యార్థుల్లో కనీస అభ్యాసస సామర్థ్యాలను పెంపొందించాలని వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అమలు అయ్యేలా చూడాలన్నారు.కేజీబీవీ విద్యాలయంలోని పదవ తరగతి విద్యార్థులందరూ మంచి జిపిఏ తో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కేజీబీవీ ఎస్ఓ స్వప్న కు సూచించారు.ఈ కార్యక్రమంలో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ఉన్నారు.



# అభివృద్ధి పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**ఆసిఫాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పంచాయితీ, హౌసింగ్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎ. పి. ఓ. లు, పంచాయతీ కార్యదర్శులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నెలాఖరులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా ముందస్తు ప్రణాళికతో నిరంతరం త్రాగునీరు అందించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. వేసవిలో గ్రామ పంచాయతీల పరిధిలోని నర్సరీలలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి దారించాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో ఆస్తి పన్ను ను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సి. ఎస్. సి. నిర్మాణ పనులను పూర్తి చేయాలని తెలిపారు. లే అవుట్ లేని భూముల క్రమబద్ధీకరణ కొరకు ఎల్ ఆర్ ఎస్-2020 లో భాగంగా అందిన దరఖాస్తులను రెవెన్యూ రికార్డులు, దస్తావేజులు సరిచూసి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి కార్యచరణలో భాగంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రజా పాలనలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హత గల వారికి ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలకు 100 రోజులు పని దినాలు కల్పించాలని, అవసరమైన ప్రాంతాలలో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని తెలిపారు. వేసవికాలం అయినందున పని ప్రదేశాలలో కార్మికుల ఆరోగ్య రక్షణ దిశగా ఉదయం, సాయంత్రం వేళలలో ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న సమయంలో పనులు చేయించడంతో పాటు త్రాగునీరు, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, నీడ సౌకర్యం కల్పించాలని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# సైబర్ నేరాలకు పాల్పడే ఘరానా ముఠా అరెస్ట్

**- ఎస్ పి అఖిల్ మహాజన్**

**- 2125 పాత మొబైల్ ఫోన్లు, 107 సిమ్ కార్డులు, ఐదు బీహార్ కి చెందిన బైక్స్, 600 మొబైల్ బ్యాటరీలు స్వాధీనం**



**ఆదిలాబాద్, మార్చ్ 11,సూర్య మేజర్ న్యూస్**
సైబర్ నేరాలను చేయాలని పథకం వేసిన ఘరానా ముఠాను ఆదిలాబాద్ రెండవ పట్టణ ,సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అదిలాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరం నందు మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన ఆరుగురు నిందితులు ముఠాగా ఏర్పడి దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడడానికి వేసుకున్న ప్లాన్లో భాగంగా తబరాక్ గ్యాంగ్ లీడర్గా ఉంటూ మిగిలిన ఐదుగురు నిందితులను బీహార్ రాష్ట్రం నుండి ఐదు బైకులతో పాటు తెలంగాణ రాష్ట్రానికి పంపి ద్విచక్ర వాహనాలలోతిరుగుతూ, పాత మొబైల్ ఫోన్స్ తీసుకొని ప్లాస్టిక్ డబ్బాలను ఇస్తామంటూ తిరుగుతూ ఊర్లలో పట్టణాలలో ఉన్న పాత మొబైల్ ఫోన్లను, సిమ్ కార్డులు , బ్యాటరీలను సేకరించడం జరుగుతుందని, వాటిలో లభ్యమైన సిమ్ కార్డుల ద్వారా, ఫోన్ల ద్వారా వివిధ రాష్ట్రాలలోని ప్రజలకు బ్యాంక్ అధికారులు అంటూ ఫోన్లు చేసి వారిని సైబర్ నేరం బారిన పడేవిధంగా చేసి, డబ్బులు సంపాదించే ఒక ముఠా యొక్క కుట్రను భగ్నం చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుండి దాదాపు 2125 పాత మొబైల్ ఫోన్ లను, 107 సిమ్ కార్డులను వీరు ప్లాస్టిక్ డబ్బాలను అమ్మడానికి ట్రేలో అమర్చి ఉన్న ఐదు ద్విచక్ర వాహనాలను , వీరు వినియోగించే ఐదు మొబైల్ ఫోన్లను, 600 మొబైల్ బ్యాటరీలను వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకొని, ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడిందని తెలిపారు. వీరు ఇదివరకే కర్ణాటక రాష్ట్రం నుంచి దాదాపు పది నుండి 12 వేల వరకు మొబైల్ ఫోన్లను సేకరించి వాటి ద్వారా వివిధ సైబర్ నేరాలకు పాల్పడడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. వీరి కుట్ర విధానం ఏమనగా ప్రజల నుండి సేకరించిన మొబైల్ ఫోన్లను వాటి సిమ్ కార్డులను వాడి అమాయక ప్రజలను మోసం చేసి ఈ ముఠా సభ్యులు పోలీసులకు చిక్కకుండా వుండాలనే దురుద్దేశంతో పక్క ఒక గ్యాంగ్గా ఏర్పడి ఈ కుట్రలను పాల్పడడం, అదేవిధంగా ఈ మొబైల్ ఫోన్లో సిమ్ కార్డులు అమాయక ప్రజల పేరుపై ఉండడంతో తమపై అనుమానం రాదు , సులువుగా చట్టం నుంచి తప్పించుకోవాలని దురుద్దేశంతో ఇలాంటి నేరాలు చేస్తారని తెలిపారు. దేశవ్యాప్తంగా భారీ ఎత్తున సైబర్ నేరాలకు పాల్పడాలనే ఉద్దేశంతో ఈరోజు అరెస్టు అయిన వీరి నుండి పెద్ద ఎత్తున సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు సేకరించి బీహార్కు తీసుకెళ్లి తబరాక్కు అప్పగించడం జరుగుతుంది. సేకరించిన ఈ సెల్ ఫోన్లు , సిమ్ కార్డుల ద్వారా తబరాక్ , అతని అనుచరులు దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు బ్యాంకు అధికారులమని నమ్మించి లేదా ఉద్యోగాలు ఇప్పిస్తామని , లాటరీ గెలిచారని ఫోన్ చేస్తూ వివిధ రకాలుగా నమ్మిస్తూ మోసం చేస్తూ ఓటిపి తెలుసుకొని అమాయక ప్రజల యొక్క బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులను మళ్లించుకోవడం జరుగుతుంది.స్వాధీనం చేసుకున్న ఫోన్ల ద్వారా ఎంతో మంది అమాయక ప్రజలను మోసగించాలని కుట్రపన్నడం జరిగింది. సైబర్ నేరస్తుల ఈ కుట్రను చాకచక్యంగా కనుక్కొని వారిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ డీస్పీ హసీబుల్లా ,ఎస్ డి పి ఓ ఆదిలాబాద్ జీవన్ రెడ్డి ,2 టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్,వారి యొక్క సిబ్బందిని అభినందించారు.

### అక్రమంగా తరలిస్తున్న

# రేషన్ బియ్యం పట్టివేత



**నస్పూర్, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్:**
అక్రమంగా డీసీఎం వ్యాన్లో రవాణా చేస్తున్న 70 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ ను మంచిర్యాల టాస్క్ ఫోర్స్ సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో, మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, రాంనగర్ వద్ద మంగళవారం పట్టుకున్నారు. నస్పూర్ నుండి కాగజ్నగర్ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాను నెంబరు (ఏపీ 24 టిఏ 9933)లో అక్రమంగా పిడిఎస్ రైసును తరలిస్తున్న , పాస్తం శ్రీనివాస్, బుడిగజంగాలు అరుణక్క నగర్ ఇద్దరు నిందితులను, అదుపులోకి తీసుకున్నారు. దీని విలువ సుమారు 277680 ఉంటుందని, తదుపరి విచారణ కొరకు నస్పూర్ ఎస్సైకి అప్పగించడం జరిగిందని టాస్క్ ఫోర్స్ పోలీసులు అన్నారు.

## కంటి అద్దాలు అవసరమైన విద్యార్థులకు పంపిణీకి చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి....**
ఏదైనా కంటి సమస్యలు ఉన్నట్లయితే ఆర్.బి.ఎస్.కె. బృందాల ద్వారా గుర్తించి ప్రభుత్వపరంగా చికిత్సలు పొందాలని తెలిపారు. ప్రతి



ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులు, వేసవికాలంలో వడదెబ్బ నుండి తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని1 వేయి 241 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డా.అనిత, జిల్లా అంధత్వ నివారణ అధికారి డా యశ్వంతరావు, వైద్యాధికారులు డా. ప్రసాద్, డా. కృపాబాయి డా. అశోక్, డా. శ్వేత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**
గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో పదోతరగతి ఉత్తీర్ణత శాతం తగ్గుతూ వస్తుందని, ఈ సారి వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడి )దీపక్ తివారీ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను ప్రోత్సాహించేలా అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా మహిళా భాగస్వామ్యం కల్పించేలా కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని అన్నారు. బేటీ పడవ్ బేటీ బచవ్ ఈకార్యక్రమం పదేళ్లు పూర్తి చేసుకుందని,దీని ద్వారా బాలికల్లో అక్షరాస్యత శాతం పెరుగుతుందని ,ఆడ పిల్లల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు అమలు అవుతున్నాయని అన్నారు. అవగాహన కల్పించేందుకు జిల్లాలో మోటివేషన్ స్పీకర్లను నియమించినట్లు చెప్పారు. మహిళా హక్కులు, సాధికరత ,సమానత్వం సాధించేందుకు ప్రతి మహిళా కృషి చేయాలని, అభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా మాట్లాడుతూ రాబోయే భావితరాలకు మహిళలు ఆదర్శంగా నిలబడాలని సూచించారు. ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకుని వాటిని సాధించేందుకు ప్రయత్నించాలని కోరారు. అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని, చదువుల్లో ముందుండాలని అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో మహిళలు కుడా పోటీలను తట్టుకుని విద్య,ఉద్యోగ రంగాల్లో రాణించాలని అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మహిళలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సిర్పూర్ టి ఎమ్మెల్యే.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే కుటుంబ సభ్యులు, సమాజం వారిని గుర్తిస్తుందని తెలిపారు. లోకంలో మహిళ తమ విలువను తెలుసుకోవాలని, ఆత్మ న్యూనతా భావాన్ని విడనాడాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా ఎదిగి తమ కాళ్లపై తాము నిలబడాలని పిలుపునిచ్చారు. భ్రూణ హత్యలు, బాల్యవివాహాలు అరికట్టినప్పుడే సమాజం పురోభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈసందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ ,సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సోన్,మార్చి11, సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో 4.15 కోట్ల నిధులతో నిర్మించిన కేజీబీవీ పాఠశాల నూతన భవనాన్ని మంగళవారం బిజె ఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. అలాగే కేజీబీవీ పాఠశాల ప్రహరీ గోడకు 49.75 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులు కేజీబీవీ విద్యాలయాలను ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదివి పేరు ప్రతిష్టలు తేవాలని, అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. రాబోయే పదవ తరగతి హాలో 10 జీపీఏ మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ డీఈఓ రామారావు, సలోమి కరుణ ఎంఈఓ సుదర్శన్, కేజీబీవీ



పాఠశాల ఎస్ఓ శ్రీలత మండల బిజెపి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ నివాసి గడ్డం రమేష్ కి డాక్టరేట్

**శ్రీరాంపూర్, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ నివాసి రమేష్ ప్రాథమిక విద్య నుండి ఫిమేల్ వాయిస్‌తో పాటలు పాడుతూ అందరిని సంతోషపరుస్తూ ఉండేవాడు, జానకమ్మ, సుశీలమ్మ, చిత్రమ్మ, వెన్నెల ముఖ్యఅతిథిగా వేదికను అలంకరించారు. జానకమ్మ, చిత్రమ్మగా యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మిస్ యూనివర్స్ కొనియాడుతూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎన్నో సృజన సినీ తారలు, రాజకీయ నాయకులు వివిధ



యూనివర్సిటీ మధురమైన పాటలు శ్రీవారికి ప్రేమలేఖలు ఎన్నో ఎన్నెన్నో పాటలను తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రేక్షకులను అలరింప చేస్తు, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో ప్రోగ్రామ్స్ ద్వారా ప్రజలని అలరింప చేస్తూ పలు సేవకార్యక్రమ్మాల్లో తన వంతు సహాయ సహకారాలను అందిస్తన్నందుకు ప్రతిభను గుర్తించి గుడ్ న్యూస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ న్యూయార్క్ యు ప్రొఫెసర్ గడ్డం రమేష్‌కు కల్చరల్ యాక్టివ్ ఫిమేల్ వాయిస్ క్రింద గౌరవ డాక్టరేటు ప్రధానం చేయడం జరిగింది. రమేష్‌కు డాక్టరేట్ రావడం పట్ల ప్రముఖులు రాజకీయ నాయకులు, బంధువులు మంతెన శంకర్, పుష్పలత, మంచిర్యాల జిల్లా ప్రజలు, కళాకారులు తదితరులు అభినందనలు తెలిపారు. రమేష్ మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉంది, అలాగే సమాజంలో మరింత బాధ్యత నాపై పెరిగిందని ఆయన పలువురితో మాట్లాడినారు.

## అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ రావటం పట్ల మాల మహానాడు ఆద్వర్యంలో సంబరాలు

**మందమర్రి, మార్చి 11, సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాతీయ మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక ఉద్యమనేత అద్దంకి దయాకర్ కు కాంగ్రెస్ పార్టీ అదిష్టానం ఎమ్మెల్సీగా ఖరారు చేయడంతో హర్షం వ్యక్తం



చేస్తూ పట్టణ మాల మహానాడు ఆద్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని మార్కెట్ లోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దయాకర్ ను ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయి పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం పట్టణ అద్యక్షులు దాసరి రాములు, జిల్లా అధ్యక్షులు గజెల్లి లక్ష్మణ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పలిగిరి కనకరాజు, నాయకులు కుమారస్వామి, నాగుల దుర్గయ్య, కోడం శ్రీనివాస్, నాగుల నారాయణ, పౌల్, అధికార ప్రతినిధి బండ రవి, దాసరి అనిల్, రంజిత్, పోషం, నర్సయ్య, మద్దెల విజయ్, బన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 14మంది పేకాటరాయుళ్లపై కేసు నమోదు

**బెజ్జూర్,మార్చి 11,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని కుష్ణపల్లి గ్రామ సమీపంలో సోమవారం రాత్రి పేకాట ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.కొంతమంది పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి 14 మందిని పట్టుకొని కేసు నమోదు చేశామని వారి వద్ద నుండి రూ.2150/- స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.మండలంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించినా అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## శ్రీ అభయాంజనేయ ఆలయ నూతన విగ్రహ ప్రతిష్ఠాపన

**కడెం,మార్చి 11,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలం ధర్మాజీపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని పాత రేవోజిపేట్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు మంగళవారం కన్నుల పండుగగా కొనసాగుతున్నయి. 2 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా నూతన ఆలయం వద్ద ప్రత్యేక హెూమాలు యజ్ఞాలు, గణపతి పూజ,నవగ్రహ పూజ,సర్వతో భద్ర మండలం తదితర పూజా కార్యక్రమాలు వేద పండితులు కుచనపల్లి చిన్న నర్సయ్య,బిక్కునూరి ఈశ్వర చర్యలు మంత్రోత్సరణల మధ్య వైభవంగా నిర్వహిస్తున్నారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు, జాలాది వాసం కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు.



## వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, మార్చి 11, సూర్య మేజర్ న్యూస్ :**

రోజురోజుకు ఎండలు మండుతుండడంతో భూగర్భ జలాలు అంతరించిపోయి నీటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని ఆ సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని



ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం జన్నారం మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధ గ్రామాలకు చెందిన వారికి మంజూరైన 92 కల్యాణ లక్ష్మి, 5 షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా మహిళలనుద్దేశించి బొజ్జు పటేల్ మాట్లాడుతూ కడెం ప్రాజెక్టు నీటిని వృధా చేసుకోవద్దని పొదుపు చేసుకుంటే మంచిదని అన్నారు. అవసరం ఉన్నంత నీటిని వాడుకొని ఇతరులకు ఉపయోగపడే విధంగా వాడుకోవాలన్నారు. గ్రామాలలో మంచినీటిపై ప్రజలు ఇబ్బంది పడకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి ఏర్పడడానికి దృష్టి సారించిందని, ఆడపడుచులకు పెళ్లి చేస్తే కుటుంబంపై భారం పడుతుందనే ఆలోచనతో కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష 116 రూపాయలు అందజేస్తుందని, ఇలాంటి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. అలాగే బుధవారం నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో వైల్డ్ లైఫ్ సమస్యతో పాటు నియోజకవర్గంలో ఉన్న అన్ని రకాల సమస్యలను ప్రస్తావిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, డిటి రామ్మోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ సయ్యద్ ఫసియుల్లా, జిల్లా మండల నాయకులు సయ్యద్ ఇసాక్, పంకజ, ముత్యం సతీష్, మహమ్మద్ రియాజుద్దీన్, కంప సుధీర్, దుమళ్ళ రమేష్, మామిడిపల్లి ఇందయ్య, దాముఖ కరుణాకర్, దుర్గం గంగాధర్, కంటెం శంకర్, హజార్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న అధికారులు

**బెజ్జూర్, మార్చి11,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేసి పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకున్నారు.నమ్మదగిన సమాచారం మేరకు బెజ్జూర్ మండల కేంద్రంలోని గొల్లవాడ ప్రాంతంలో .సల్మాన్ ఖాన్ అనే వ్యక్తి ఆటోలో రాయితీ బియ్యం తరలిస్తుండగా ఎన్ఫోర్స్మెంట్ డిటీ రాజ్ కుమార్,ఆర్ఐ సంతోష్ అతన్ని పట్టుకొని కేసు నమోదు చేశారు.5 క్వింటాళ్ల రాయితీ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.ప్రభుత్వం ఉచితంగా పేదలకు అందించే రాయితీ బియ్యాన్ని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించి అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.



## విద్యుత్ తీగల అడ్డం వస్తున్నాయని చెట్ల నరికివేత

### - నీడనిచ్చే చెట్లు గోడ్డలి వేటుకి నేలకొరిగే.

### - మొక్కలు నాటారు.. అడ్డువస్తున్నాయని నరికేశారు

**ఇచ్చోడ ,మార్చి 11,సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని దుబార్ పేట్ గ్రామం ఇరువైపులా నాటిన చెట్లను ఒకవైపు నుండి వెళ్తున్న విద్యుత్ తీగలకు అడ్డు వస్తున్నాయని చెట్లను నరికి వేయడం. అలా చేస్తే మనిషి మనుగడకు చెట్లు చాలా అవసరం



వర్షపాతం, కాలుష్యాన్ని పరిరక్షించేవి చెట్లు అనే నేపథ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి మొక్కల సంరక్షణకు కృషి చేస్తోంది.ప్రతి గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం జరుగుతుంది.కానీ దీని భిన్నంగా గత నాలుగు సంవత్సరాల క్రితం నాటిన మొక్కలు నేడు నీడనిచ్చే చెట్లుగా మారాయి. వాటిని 'సెస్ సిబ్బంది' విద్యుత్ హైటెన్షన్ వైర్లకు అడ్డువస్తున్నాయని నరికివేశారు.

## ప్రతీ వారం పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు

**కాగ జ్ నగర్,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకట లక్ష్మీ-చంద్రయ్య మెమోరియల్ సర్విస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్,డాక్టర్ కొత్తపల్లి అనితల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలకు 39 మంది హాజరు కాగా, వారిలో 24 మందికి శస్త్రచికిత్స అవసరమని, ఈ సందర్భంగా కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామని, ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని,ఈ అవకాశాన్ని ప్రజలందురు సద్వినియోగ పర్చుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ డా వెంకటేష్ ,బియ్యల శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి పాల్గొన్నారు.



## దృశ్యశ్రవణం ద్వారా శాస్త్రవేత్తలతో చర్చించే అవకాశం

### - కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ కోటా శివకృష్ణ.

**బెల్లంపల్లి, మార్చి 11, సూర్య మేజర్ న్యూస్:**

దృశ్య శ్రవణం విధానం ద్వారా పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టిందని కృషి



విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కోట శివకృష్ణ తెలిపారు. మంగళవారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన దృష్య శ్రావన పరికరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆన్లైన్ విధానం ద్వారా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ డాక్టర్ అల్దాస్ జానయ్య ప్రారంభించగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించినట్లు కోఆర్డినేటర్ తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల,కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాల రైతులకు ఈ విషయంపై బెల్లంపల్లి కేవీకే లో అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ యు. స్రవంతి, డాక్టర్ ఏ. నాగరాజు, డాక్టర్ ఐ. తిరుపతి, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తా

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ టౌన్,సూర్య మేజర్ న్యూస్**

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నూతన



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. మంగళవారం ఎస్పీని ఆదిలాబాద్ టీఎన్జీవో యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో సత్కరించి పూల బొకే అందజేశారు. అంతకుముందు సంఘం డైరీతో పాటు క్యాలెండర్లు ఎస్పీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు సంద అశోక్ ప్రధాన కార్యదర్శి ఎ.నవీన్ కుమార్ నాయకులు తిర్మల్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి , రాజేశ్వర్, చిట్ల గంగాధర్ , ఫహీం, కె.రాజు, రవి కుమార్ , తాలూకా బాధ్యులు అరుణ్, దత్తు, కలీం, సోహేల్,నితిన్, రజినీకాంత్, జిల్లా పోలీస్ కార్యాలయ పర్యవేక్షకులు అషన్న,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధుతో తెచ్చిన్న చిచ్చు

### -సంఘ బహుష్కరణ

**లక్ష్మణచందా, మార్చి11,సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండల కేంద్రంలో దళిత బంధు తెచ్చిన చిచ్చు వల్ల సంఘ బహిష్కరణ వివాదం ముదిరింది.గ్రామంలో గత ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు పథకంలో భాగంగా 15 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడంతో వివాదం రాజుకుంది. ఎంపిక చేసిన 15 మందిని మాల సంఘము నుండి బహిష్కరణ చేయడం జరిగింది.



ఎలాంటి శుభాకార్యాలు, మంచి, చెడు పనులకు వారిని ఆహ్వానిచడం లేదు.తమకు న్యాయం చేయాలనీ కొన్ని రోజుల కిందట మండలంలో పర్యటించిన యం.ఎల్. మహేష్ రెడ్డికి వినతి పత్రం అందచేసిన ఎలాంటి పురోగతి కనిపించ లేదు. సోమవారం రోజు బాధితులు జిల్లా కలెక్టర్, ఎస్.పికి తమ గోడు చెప్పుకొని న్యాయం చేయాలనీ కోరారు.

## మావల పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్

**మావల,మార్చ్ 11,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లాలోని మావల ,రూరల్ పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన రూరల్ సీఐ కే ఫణిధర్ ,మావల రెండవ ఎస్సై గౌతమ్,పోలీస్ స్టేషన్ పరిసరాలలో ఒక మొక్క నాటి, పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు .ఈ సందర్భంగా రెండు పోలీస్ స్టేషన్ల పరిసరాలను కేటాయించిన స్థలాన్ని సరిహద్దుగా ఉన్న పోలీస్ స్టేషన్ల వివరాలను పోలీస్ స్టేషన్ పరిధిని పూర్తి వివరాలను తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల ,ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలియజేశారు. మీరు నియంత్రణ కోసం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ ,రౌడీ షీట్లను పరిశీలిస్తూ ఉండాలని తెలియజేశారు. గ్రామ గ్రామాన విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలని తెలియజేశారు. అదేవిధంగా రూరల్ పోలీస్ స్టేషన్ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. స్టేషన్ ఆవరణలో ఉన్న అనవసర వాహనాలను సంబంధించిన



తగు చర్యలను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ గ్రామీణ సీఐ కె ఫణిదర్, ఎస్సైలు ముజాహిద్, గౌతమ్, పీర్ సింగ్ నాయక్, మావల మరియు రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళాలు పగలగొట్టి చోరీ

**కడెం,మార్చి 11,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని సారంగాపూర్ గ్రామానికి చెందిన వంగ గౌతమి అనే మహిళ ఇంట్లో గత రాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి



దొంగలు చోరీకి పాల్పడ్డారు.గౌతమి భర్త సుధాకర్ గల్ఫ్ దేశం వెళ్లడంతో తన యరాలు బంధువు ఇంట్లో రోజు మాదిరి పడుకునేందుకు రాత్రి 9 గంటల ప్రాంతంలో వెళ్లగా ఉదయం లేచి చూసేసరికి ఇంటి తాళాలు, బీరువా పగలగొట్టి ఇంట్లో ఉన్న 2 తులాల బంగారం,5 తులాల వెండి గొలుసులను దొంగలు ఎత్తుకెళ్లారు. కడెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే ఘటన స్థలానికి ఇంచార్జ్ ఎస్సై శంకర్ చేరుకొని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని క్లూస్ టీం ద్వారా విచారణ చేపట్టారు.

## డోర్లి 2 ఓసీ ని సందర్శించిన అధికారులు

**బెల్లంపల్లి, మార్చి 11, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియాలో మూత పడిన డోర్లీ ఓసీ 2 గనిని సందీప్ ఎస్ పరాంజ పే (ఓఎస్డి, కోల్ కంట్రోల్ ఆఫీస్ నాగ్ పూర్) డివి సుబ్రమణ్యం (ఓఎస్డి, కోల్ కంట్రోల్ ఆఫీస్ కొత్తగూడెం) లు మంగళవారం రోజున సందర్శించారు. మూత పడ్డ గని మరియు పరిసర ప్రాంతాల్లో చేపట్టిన పర్యావరణ పనులు పరిశీలించారు. నాటిన మొక్కలను, ఎదిగిన వృక్షాలను చూశారు. పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న నీటి నిర్వహణ, మృత్తిక సంరక్షణ చర్యలు వాటి వివరాలను తెలుసుకున్నారు.రక్షణ కంచెలను చూశారు. అంతకుముందు జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఇంచార్జి జిఎం ఎం. నరేందర్ అధికారులకు బెల్లంపల్లి ఏరియా వివరాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం కె. రాజమల్లు, ఏరియా సర్వే అధికారి అఫ్సర్ పాషా, శేఖర్ (డివై ఎస్ఎస్ఓ) కార్పోరేట్ అదనపు మేనేజర్లు వి తిరుపతి,బాబ్జి, డోర్లి ఓసీ 2 మేనేజర్ మహేష్, ఎన్విరాన్మెంట్ అధికారి హరీష్ , ఫారెస్ట్ అధికారి రమణా రెడ్డి, ఎస్టేట్ అధికారి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య.

**బెల్లంపల్లి, మార్చి 11, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా నెన్నెల మండల కేంద్రంలోని బోయవాడకు చెందిన అబ్బర్ల మహేష్ (21) అనే వ్యక్తి సోమవారం అర్ధరాత్రి గ్రామ శివారులోని మామిడి చెట్టుకు క్లచ్ వైర్ తో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత కొద్ది రోజులుగా మహేష్ నిద్రలో ఉలిక్కిపడుతూ వింతగా ప్రవర్తిస్తూ ఉండేవాడని తెలిపారు. సోమవారం రాత్రి ఇంట్లో చనిపోవడానికి ప్రయత్నించగా కుటుంబ సభ్యులు అడ్డుకోవడంతో అందరూ పడుకున్న సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాడన్నారు. ఉదయం లేచి చూసేసరికి మహేష్ ఇంట్లో కనిపించలేదని తెలిపారు. అదే గ్రామానికి చెందిన మోబిన్ అనే వ్యక్తి మామిడి తోట శివారులో మహేష్ క్లచ్ వైర్ సహాయంతో ఉరి పెట్టుకుని చనిపోయాడని సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి చూసేసరికి మహేష్ చెట్టుకు ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు అని మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

### ప్రజా పాలనే లక్ష్యంగా

## కాంగ్రెస్ ప్రభుత్వం

### - కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

### కోసం భూమి పూజ - ఖానాపూర్ ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఓ వరమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో 58 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,



పేదవాడి ఆర్థిక భారాన్ని తగ్గించడంలో కళ్యాణ లక్ష్మీ పథకం ఎంతో చేయూతను అందిస్తోందని అన్నారు. ఆడపడుచుల కుటుంబాలకు ఈ పథకం వల్ల చాలా మేలు చేకూరుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సకాలంలో చెక్కులను బ్యాంకులో జమ చేసి డబ్బులను ఉపసంహరణ చేసుకోవాలని పేర్కొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ

ఖానాపూర్ మండలంలోని అడవి సారంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి పేదవాడికి పక్క ఇండ్లు కట్టించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా



సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. వేరు వేరుగా జరిగిన కార్యక్రమాల్లో దోనికని దయానంద్, రాజురా సత్యం, నిమ్మల రమేష్, తోట సత్యం, కావాలి సంతోష్, ఎమ్మార్వో, ఎంపీఓ, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మహిళల ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

క్రీడలు మహిళల ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.మంగళవారం కొండాపూర్ సమీపంలోని నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రిడల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మహిళల ప్రత్యేక క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచే గొప్ప సాధనంగా నిలుస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. విజయం సాధించినవారు విజయాన్ని మరింత ప్రేరణగా తీసుకుని ముందుకు సాగాలని, అలాగే ఇతర క్రీడాకారులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు ఈ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తున్నారన్నారు. మహిళల క్రీడా ప్రోత్సాహానికి జిల్లాలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం వివిధ క్రీడా



పోటీలలో గెలుపొందిన మహిళలకు కలెక్టర్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళ ఉద్యోగులు, నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జైనూర్ లో మెగా వైద్యశిబిరం
## - జైనూర్ సిఐ రమేష్

**జైనూర్ మార్చ్ 11 సూర్య మేజర్ న్యూస్**

పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ వారి సహకారం తో ప్రతిమ సంచార ఆరోగ్య రతంచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జైనూర్ సీఐ రమేష్, ఎస్సై సాగర్ లు తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జైనూర్ పోలీస్ స్టేషన్ ముందు ఉన్న క్రికెట్ గ్రౌండ్ లో మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. జైనూర్, సిర్పూర్( యు) లింగాపూర్, కెరమేరి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ శిబిరంలో బీపీ షుగర్ గుండె సంబంధించిన వ్యాధులు క్యాన్సర్ పక్షవాతం తదితర వ్యాధులకు సంబంధించిన వైద్య చికిత్సలను వైద్య నిపుణులు చేస్తారని వారు తెలిపారు. ఎవరికైనా ఆపరేషన్ అవసరమైతే కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజల కోరారు.

## ట్రేడ్ మేన్స్‌కి సైతం సూపర్వైజర్స్ మాదిరిగా సూటబుల్ జాబ్

**మందమర్రి, మార్చ్ 11, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి సీ ఏండి బలరాం, గుర్తింపు కార్మిక సంఘం నాయకుల మధ్య జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ట్రేడ్ మేన్స్ కి సైతం సూపర్వైజర్స్ మాదిరిగా సూటబుల్ జాబ్ ఇచ్చుటకు ఒప్పందం కుదుర్చుకోవడం హర్షనీయమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ట్రేడ్ మెన్స్ నాయకులు టేకుమట్ల తిరుపతి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయం ట్రేడ్ మెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ గత శుక్రవారం సింగరేణి సిఎండి బలరాంతో గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ నాయకులు మధ్య జరిగిన సీఎండి స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సమావేశంలో ట్రేడ్ మెన్స్ లకు సైతం సూపర్వైజర్ లాగా సూటబుల్ జాబ్ ఇచ్చుటకు అంగీకరించారని తెలిపారు. ఇందుకు కృషిచేసిన సిపిఐ కొత్తగూడెం శాసనసభ్యులు, యూనియన్ గౌరవ అధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లకు ట్రేడ్ మెన్స్ ల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ మెన్స్ నాయకులు ఎన్ రాజ్ కుమార్, భాస్కర్, కే వేణు, జి రాజశేఖర్, ఎండి ముస్తాఫ్ అలీ, కిరణ్, ఎస్ అనిల్, ఎస్ మహేష్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ప్లంబింగ్ దినోత్సవం

**మందమర్రి, మార్చ్ 11, సూర్య మేజర్ న్యూస్:** ప్రపంచ ప్లంబింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలోని ప్లంబర్స్ & ఎలక్ట్రిషన్స్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి అజీజుర్ రెహమాన్,పిల్లి మల్లేష్ లు మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పరిరక్షించడంలో ప్లంబింగ్ పాత్రను తెలుపుతూ ప్రతి ఏటా మార్చి 11 న ప్రతిచోట ప్రపంచ ప్లంబింగ్ దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించడంలో నీటి పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్లంబింగ్ పోషించే పాత్ర ముఖ్యమైనదని వారు అన్నారు. సమాజంలో ఆర్థిక శ్రేయస్సు ప్రజారోగ్యం పర్యావరణ స్థిరత్వానికి ప్లంబింగ్ ప్రాథమికమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్లంబర్స్, ఎలక్ట్రిషన్స్ పాల్గొన్నారు.

## కళాశాలల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

## - శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ సూర్య మేజర్ :**

రాష్ట్రంలోని కళాశాలల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా ప్రత్యేక ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో 30 కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు.తదనంతరం కేజీబివి కళాశాలలో 2కోట్ల 30లక్షల వ్యయంతో నిర్మించనున్న భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు.కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.పేదరికాన్ని నిర్మూలించే ఏకైక ఆయుధం చదువు అని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.పేదలకు మేలు చేకూరేలా ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో చేయూతను అందిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాహణాల తనిఖీ

**వేమనపల్లి, సూర్య మేజర్ న్యూస్**

రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలోని నీల్వాయి నర్సరీ వద్ద నీల్వాయి ఎస్సై శ్యాం పటేల్ వచ్చిపోయే వెహికల్స్ చెకింగ్ మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు వెహికల్ చెకింగ్ నిర్వహించడం జరిగిందని, టూ వీలర్ ,ఫోర్ వీలర్ వెహికల్ చెకింగ్ చేసి ధ్రువపత్రాలు లేని వెహికల్స్ కు జరిమానా విధించడం జరిగిందని ,అదేవిధంగా మహారాష్ట్ర ఆనుకుని ఉన్న వేమనపల్లి మండలానికి ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించినట్లు అయితే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు సత్యం, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## తిర్యాని మండల నాయీ బ్రాహ్మణ నూతన కార్యవర్గం ఎన్నిక

**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండల నాయీ బ్రాహ్మణ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా నాయీబ్రాహ్మణ కార్యవర్గ సభ్యులు కళ్యాణపు తిరుపతి తెలిపారు. నాయీబ్రాహ్మణ సేవా సంఘం తిర్యాని మండల గౌరవ అధ్యక్షులుగా కోదురుపాక శంకర్,లచ్చయ్య,అధ్యక్షులుగా కళ్యాణపు అంజయ్య,ఉపాధ్యక్షులుగా కోదురుపాక శ్రీనివాస్, జుజూరి రమేష్,ప్రధాన కార్యదర్శి గా కళ్యాణపు దామోదర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోదురుపాక పవన్ నంద,ప్రచార కార్యదర్శిగా కళ్యాణపు మనోహర్ తో పాటు మరో ఐదుగురిని కార్యవర్గ సభ్యులగా ఎన్నుకున్నట్లు ఈ ఎన్నికల కు ముఖ్యఅతిథిలుగా జిల్లా నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కోదురుపాక ఇస్తారి,కోశాధికారి సంతోష్ లు హాజరయినట్లు ఆయన తెలిపారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**వాంకిడి, మార్చి 11 సూర్య మేజర్ న్యూస్**

వేసవి సెలవుల్లో యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని వాంకిడి ఎస్సై ప్రశాంత్ సూచించారు.మంగళవారం మండలంలోని సవాతి, ధాబా గ్రామాల్లో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు,యువకులు ఖాళీగా ఉండటం వల్ల చెడు అలవాట్లకు గురయ్యే అవకాశముందని,క్రీడలు, ఉపయోగపడే పనులు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టడం ద్వారా అలాంటి ధోరణులను నివారించవచ్చని తెలిపారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధారుధ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామస్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా, సహాయం అవసరమైనా పోలీసుల సహాయాన్ని కోరాలని ఆయన సూచించారు.అనంతరం గ్రామ యువకులకు వాలీబాల్ కిట్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వ హయంలోనే పేదోడి సొంతింటి కళ నెరవేరనుంది

**కడెం సూర్య మేజర్ న్యూస్ :**

పేదోడి సొంతింటి కలలను ప్రజా ప్రభుత్వం హయాంలోనే నెరవేరనున్నాయని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.మంగళవారం కడెం మండలంలోని రైతు వేదిక భవనంలో 58మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.నర్సాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి మాట్లాడుతూ.ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల అందేలా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు పరుస్తుందన్నారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ రెడ్డి,మల్లేష్ యాదవ్,ముస్కు రాజు,దుర్గం రాజేష్, ఆకుల లచ్చన్న, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తిర్యానిలో నేడు మల్లన్న కళ్యాణం

**తిర్యాని సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండల కాపు సంఘం ఆధ్వర్యంలో నేడు మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ ఆవరణంలో స్వయంగా కొలువైన శ్రీ మల్లికార్జున స్వామికి పట్నాల కార్యక్రమం కాపు సంఘం ఆధ్వర్యంలోసంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ నాయకులు తెలిపారు మంగళవారం మొదట పచ్చని పందిరి, అనంతరం గ్రామ దేవత పోచమ్మకు ప్రత్యేక పూజలు, గంగ స్నానం, సాయంత్రం కూర్రలు పట్టుట, అనంతరం మహిలపోలు కార్యక్రమం, సుంకు బియ్యం దంచుట, తిరిగి నేడు ఉదయం మల్లన్న కళ్యాణం, తదనంతరం స్వామి వారి నాగవేల్లి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఒగ్గు పూజారులు పుర్ర నాగేష్ తెలిపారు. కావున మండలంలోని ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కాపు సంఘం నాయకులు కోరారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారి పేర్కొన్నారు.

## మద్యం మత్తులో మహిళపై గొడ్డలితో దాడి..సీఐ కె శశిధర్ రెడ్డి

**మందమర్రి, మార్చి 11, సూర్య మేజర్ న్యూస్.:** త్రాగడానికి నీరు ఇవ్వలేదనే అక్కసుతో మద్యం మైకంలో మహిళపై గొడ్డలితో దాడికి పాల్పడ్డ నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సీఐ కె శశిధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అంగడిబజార్ పాత సీఎస్పి రోడ్డులో గతంలో నివాసముండి అనారోగ్య కారణాల వల్ల కొన్ని సంవత్సరాల క్రితం ఆర్కే- 5 ఏరియా నస్పూర్ కాలనీకి కుటుంబంతో సహా వలస వెల్లిన కుమార్ నాలుగు రోజుల క్రితం అంగడిబజార్ పాత సీఎస్సీ రోడ్డులోని తన తల్లి ఇంటికి వచ్చినప్పటి నుండి ప్రతి రోజు మద్యం సేవిస్తున్నాడు. సోమవారం రాత్రి సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో అతిగా మద్యం సేవించి సమీపంలోని రాంబాయి ఇంటికి వెళ్లి త్రాగేందుకు నీరు కావాలని అడగగా రాంబాయి కుమారుడు రవికుమార్ తాగేందుకు నీరివ్వగా వాటిని తాగి వెల్లిన కుమార్, మరల కాసేపటి తరువాత వచ్చి నీరు కావాలని మళ్ళీ అడగగా రాంబాయి నీళ్లు లేవని సమాదానం చెబుతూ ఖాళీ బిందెను చూపించింది. దీనిపై ఆగ్రహం చెందిన నిందితుడు కావాలనే తాగేందుకు నీరు ఇవ్వడం లేదని అక్కసుతో గొడ్డలితో రాంబాయిపై దాడికి పాల్పడ్డాడు. ఇంట్లో ఉన్న బాధితురాలి కుమారుడు రవికుమార్ బయటకు వచ్చేలోపు నిందితుడు అక్కడి నుండి పరారయ్యాడు.దాడి సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని బాధితురాలిని చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ తలించారు. ఈ మేరకు బాధితురాలి కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుని కోసం గాలిస్తుండగా మంగళవారం జాతీయ రహదారి టోల్ గేట్ వద్ద పారిపోవడానికి సిద్ధంగా ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు.